# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 296 | వరంగల్ | మంగళవారం, 01 సెప్టెంబర్ 2026 | పేజీలు : 02




సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ 2




# ఉమ్మడి జిల్లా కలెక్టర్లతో మంత్రుల సమీక్ష

**జనగామ, మహబూబాబాద్, పాలకుర్తి వాణి :** సోమవారం మహబూబాబాద్ కలెక్టరేట్ లో గృహ నిర్మాణ, రెవెన్యూకు సంబంధించిన అంశాలపై ఉమ్మడి జిల్లాల కలెక్టర్లతో సమీక్షిస్తున్న రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుపై దిశా నిర్దేశం చేశారు. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామ చంద్రు నాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, ఎంపీలు కడియం కావ్య, పోరిక బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్), పాలకుర్తి ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్విని రెడ్డి, జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలకు సంబంధించిన శాసనసభ్యులు పలు కీలక అంశాలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. వారు సానుకూలంగా స్పందించారు. ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతి గడపకు చేరేలా చొరవ తీసుకోవాలని మంత్రులు సూచించారు.

# రైల్వే డబుల్ లైన్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**



**హైదరాబాద్, పాలకుర్తి వాణి :** రైల్వే డబుల్ లైన్ భూసేకరణ పనులు వేగవంతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. సోమవారం, రాష్ట్రంలోని రైల్వే రోడ్డు ప్రాజెక్టుల భూసేకరణ, రైల్వే విస్తరణ, డబుల్ లైన్, ప్రగతి ప్రాజెక్టుపై హైదరాబాదు నుంచి రాష్ట్ర రోడ్డు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైల్వే విస్తరణకు అవసరమైన భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి చేసి భూములను అప్పగించాలని కలెక్టర్లను ఆదేశించారు. భూసేకరణలో ఎలాంటి జాప్యానికి తావు ఇవ్వకుండా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.


WANTED

విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాలకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాలు, గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) చెక్కులను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పంపిణీ చేశారు. 262 మంది లబ్ధిదారులకు రూ.1,05,54,100 విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలు అనారోగ్య చికిత్స కోసం అప్పుల పాలవకుండా ఆదుకోవడమే ముఖ్యమంత్రి సహాయనిధి ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఖరీదైన వైద్య చికిత్స అవసరమైన కుటుంబాలకు ఈ పథకం గొప్ప భరోసాగా నిలుస్తోందని, ప్రజల ఆరోగ్యానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు.







# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

పాలకుర్తి వాణి, పాలకుర్తి : పాలకుర్తి నియోజకవర్గంలోని పాలకుర్తి మండలం విష్ణూర్ గ్రామంలో ఇటీవల జరిగిన పలు విషాద ఘటనల నేపథ్యంలో బాధిత కుటుంబాలను పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. విష్ణూర్ గ్రామ సర్పంచ్ బాలగని రజిత-యకన్న సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, వారి నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి సత్తయ్య చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం అదే గ్రామానికి చెందిన కన్నా భిక్షపతి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందేలా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.తదుపరి విష్ణూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలగని రాజు కుమారుడు ప్రకాష్ ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో, వారి కుటుంబాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పరామర్శించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోగు శ్రీనివాస, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, ఎండి. మదార్, మారం శ్రీనివాస్, పన్నీరు వెంకన్న, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







# సీఈవో సత్యనారాయణ రెడ్డి పదవి విరమణ

**పాలకుర్తి వాణి, పాలకుర్తి** : పాలకుర్తి మండల కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో సత్యనారాయణ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా ఆయనను సన్మానించారు. సమావేశంలో Fscs ఛైర్మన్ బొబ్బాల అశోక్ రెడ్డి, వైస్ ఛైర్మన్ కారుపోతుల వేణు గౌడ్, బ్యాంకు డైరెక్టర్స్ గూడ రాఘవులు, దండేబోయిన నాగమల్లు, చిగురు శేఖర్,ఎడవెల్లి పుష్పలత, సోమల్లయ్య, వాసు నాయక్, వీరన్న, వెంకన్న,గంట రామయ్య, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# తండాలో ఉచిత వైద్య శిబిరం

**నిజామాబాద్, పాలకుర్తి వాణి:** జక్రాన్ పల్లి మండలం లోని గన్య తండాలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రముఖ వైద్యులు అజ్మీర ప్రకాష్, శైలజ ఆధ్వర్యంలో దూరి బాయి, బికియా నాయక్ వర్ధంతి సందర్భంగా ప్రజలకు వైద్య సేవలు అందించారు. లక్ష్మీ శైలజ, మల్లారెడ్డి సూపర్ స్పెషాలిటీ సహకారంతో వైద్యులు సుజాత, కళ్యాణి, చంద్రమోహన్, కూరపాటి కార్తీక్, రాజేశ్వర్, వైష్ణవి తదితరులు ఏకధాటిగా వైద్య సేవలు అందించారు. గిరిజనులు ఎంతో పోషకాలతో కూడిన ఆహారం తీసుకుంటారని, అలాగే ఆరోగ్యం పట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు.



Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341